క్లుప్తంగా

జిల్లా కమిటీలో నేరేడుచర్లవాసులకు చోటు


యారవ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు


రవీందర్, జిల్లా కమిటీ సభ్యుడు

నేరేడుచర్ల : భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీలో ఇద్దరు నేరేడుచర్లవాసులకు చోటు దక్కింది. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా యారవ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడిగా గుంజ రవీందర్‌ను ఇటీవల తుంగతుర్తిలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు స్థానికంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని అన్నారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

మునగాల : మండలంలోని కలకోవలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 3, 4 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీలు, ఎంపిక నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే బాలబాలికలకు అండర్-14, 17 విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొనే విద్యార్థులు తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ధృవీకరించిన బోనఫైడ్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ


దాతలను సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు పట్టణానికి చెందిన వ్యాపారవేత్త కొత్త వెంకటేశ్వర్లు – సుజాత కుమారులు ప్రదీప్, సందీప్ రూ.30వేల విలువైన కంప్యూటర్‌ను మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా దాతలను, వారికి సహకరించిన తమ్మన సుజాతలను హెచ్‌ఎం దాడి నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్‌బండ్ పనులు పునఃప్రారంభించాలి


ఇరిగేషన్ ఈఈకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలో నిలిచిపోయిన మినీ ట్యాంక్ బండ్ పనులు పునః ప్రారంభించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి కోరారు. మంగళవారం సీపీఎం నాయకులతో కలిసి నిర్మాణంలో ఉన్న మినీ ట్యాంక్ బండ్‌ను పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ ఈఈ అశోక్‌కుమార్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా సుందరీకరిస్తామని రూ.8 కోట్ల నిధులు కేటాయించారని, ఆ నిధులతో అరకొరగా పనులు చేసి అసంపూర్తిగా వదిలేశారని చెప్పారు. పట్టణంలోని చెరువులోకి మురుగు నీరు, చెత్తచెదారం చేరుతోందని, దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా చెరువు సమీపంలోని ఇళ్లు వరద నీటిలో మునిగిపోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శీలం శ్రీను, యోనా, వీరయ్య, వీరమల్లు, పి.నాగేశ్వరరావు, వీరస్వామి, వెంకటి, మల్లయ్య, తిరుపయ్య, వీరబాబు, శ్రీను, గోవిందు, వేణు, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అనంతగిరి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు మంగళవారం అనంతగిరి ఎంపీడీఓ హరిసింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సామపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో జీఓ నంబర్ 51ను సవరించాలని కోరారు. ప్రతి నెల ఒకటోవ తేదీన గ్రీన్ చానల్ ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. యూనియన్ జిల్లా కోశాధికారి గుండు సురేష్, మండల అధ్యక్షుడు దేగ హనుమంతు, ఉపేందర్, రేణుక, రమా, కళావతి పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్ రాజశేఖరరెడ్డి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు


కోదాడరూరల్ : కోదాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


మఠంపల్లి : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : దివంగత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల పెన్నిధి అని, ఆయన హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్ అన్నారు. మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా పట్టణ పరిధిలోని కొమరబండలో వైఎస్సార్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైఎస్సార్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు. కార్యక్రమంలో ముత్తయ్య, పాపారావు, నాగయ్య, నరేష్, ఉపేందర్, గోవిందు, శివ, సురేష్ తదితరులు ఉన్నారు.

పేదల పక్షపాతి వైఎస్సార్

కోదాడరూరల్ : డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పక్షపాతి అని, పేదల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడని టీపీసీసీ డెలిగేట్ సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రమీల టవర్ వద్ద గల ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. గుడిబండలోని గోపిరెడ్డినగర్ వద్ద కాలనీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, వైఎస్ అభిమానులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ పార సీతయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ధనమూర్తి, కొండల్‌రెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, పిడతల శ్రీను, గంధం యాదగిరి, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, తిపిరిశెట్టి సుశీలరాజు, పెండెం వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, దేవమణి, సైదానాయక్, వీరారెడ్డి, బగ్దాద్, బజాన్ ఉన్నారు.

రామలక్ష్మీపురంలో వైఎస్సార్ వర్ధంతి

మండలంలోని రామలక్ష్మీపురంలో వైఎస్సార్ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల సాగర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఇనుపకుతికెల లక్ష్మీనరసింహమూర్తి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి కన్నారెడ్డి, నాయకులు సుభాష్‌రెడ్డి, అన్నెం నరసింహారెడ్డి, కొప్పుల కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, పాపిరెడ్డి తదితరులు ఉన్నారు.

గణపవరంలో..

మండలంలోని గణపవరంలో వైఎస్సార్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతరాంరెడ్డి, నాగప్రసాద్, చిన్నకోటయ్య, శ్రీధర్‌రెడ్డి, నారపరెడ్డి, సత్యం, లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, ఆదిరెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని మంగళవారం హుజూర్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, పీసీసీ మెంబర్ దొంగరి వెంకటేశ్వర్లు, నాయకులు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, గల్లా వెంకటేశ్వర్లు, ఎండీ అజీజ్ పాషా, జక్కుల మల్లయ్య, కోడి ఉపేందర్, ఎం.సైదులు, ఎస్.శ్రీనివాస్, అమర్‌నాథ్‌రెడ్డి, సుబ్బరాజు, రామరాజు, రామ్మూర్తి, ఎం.సత్యనారాయణ, మన్సూర్ అలీ, బెంజిమెన్, దిల్, టి.సైదులు నాయక్, కె.సైదులు, బిక్కన్, బి.గోవిందరావు, శ్రీనివాస్, పుల్లయ్య, హనీఫ్, ఎం.వెంకన్న, ఎం.సైదులు, ఎల్లయ్య, నజీర్, వీరబాబు, రామారావు, లింగయ్య, మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

మొగలాయికోటలో..

అనంతగిరి : మండలంలోని మొగలాయికోటలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతిని వివిధ పార్టీల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొళ్లూరి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి, సింగారెడ్డి కిరణ్‌రెడ్డి, శ్రీమన్నారాయణరెడ్డి, సింగారెడ్డి బ్రహ్మారెడ్డి, గాయం అప్పిరెడ్డి, దేవరపల్లి మాధవరెడ్డి, వాక భద్రారెడ్డి, వడ్డేపూడి వీరబాబు, కొండ్రు అనిల్, కొండ్రు జయరాజు, శ్రీకాంత్, వీరయ్య పాల్గొన్నారు.


చిలుకూరు : బేతవోలులో..


అనంతగిరి : మొగలాయికోటలో..

రైతు సంక్షేమానికి వైఎస్సార్ కృషి

మఠంపల్లి : రైతు సంక్షేమానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి చేశారని మఠంపల్లి మాజీ సర్పంచ్‌లు ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, కర్నె రమణావెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మల్లికంటి అంజమ్మబుచ్చయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్‌ఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. వారు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ,, జలయజ్ఞం, 108 సర్వీస్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ అభిమాన సంఘం జిల్లా నాయకులు గాదె జయభారత్‌రెడ్డి, కర్నె వెంకన్న, గాదె లూర్థుమారెడ్డి, జార్జిరెడ్డి, థామస్‌రెడ్డి, ఇన్నారెడ్డి, తిరుమలరెడ్డి పెదబాలశౌరెడ్డి, టీఆర్ బాలశౌరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి శౌరి, మీసాల మధుబాబు, వీరబాబు, బాలరెడ్డి, గొలమారి థామస్‌రెడ్డి, ఆనందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కలకోవలో..

కలకోవలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి పనస విజయ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు పనస శంకర్, నాయకులు దొంగరి అప్పారా వు, కొంపెల్లి వీరబాబు, మండవ చంద్రయ్య, గన్నా నరసింహారావు, జూకూరి గుర్వయ్య, కుడుము ల వీరయ్య, సిద్దుల వీరయ్య, కుడుముల వెంకటేశ్వర్లు, పనస పెద్ద శ్రీను, చిత్తలూరి మురళి, పనస లింగయ్య, పనస తిర్పయ్య, సిద్దుల నగేష్ పాల్గొన్నారు.

విజయరాఘవపురంలో..

మండలంలోని విజయరాఘవపురంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, కాంగ్రెస్ నాయకులు గోదేశి నాగేశ్వరరావు, బత్తిని లక్ష్మీనారాయణ, గన్నా రవి, సొంపంగు బుచ్చిరాములు, పల్లపు ఎల్లయ్య, బెల్లంకొండ వెంకటయ్య, పస్తం చిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తాడువాయిలో..

మండలంలోని తాడువాయిలో వైఎస్సార్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మాతంగి బసవయ్య, గట్టు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముకుందాపురంలో..

మండలంలోని ముకుందాపురంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బేతవోలులో..

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి, పార్టీ జిల్లా నాయకులు వనపర్తి రామారావు, రెమిడాల ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.


మునగాల : విజయరాఘవపురంలో..


కోదాడరూరల్ : గోపిరెడ్డినగర్‌లో..


మునగాలలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


మునగాల : ముకుందాపురంలో..


మునగాల: కలకోవలో..


కోదాడరూరల్ : కొమరబండలో..


మునగాల : తాడువాయిలో..


కోదాడరూరల్ : రామలక్ష్మీపురంలో

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కోదాడరూరల్ : విద్యార్థులు పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకొని వాటి సాధన దిశగా చదువులో రాణించాలని ఎల్ఐసీ కోదాడ బ్రాంచ్ మేనేజర్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో సంస్థ 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏడీఎం సంజీవయ్య, ఏబీఎం రాము, ఏఏఓ అమర్‌సింగ్, రమేష్, మోహన్‌రెడ్డి, మల్లేష్, విజయ్, శంకర్, కన్నయ్య, సువర్ణరాణి తదితరులు ఉన్నారు.

రైతులకు నోటీసులు ఇవ్వడం దారుణం

మునగాల : మండలంలోని తాడువాయి ప్రాథమిక సహకార సంఘం పరిధిలో గల కలకోవ గ్రామానికి చెందిన పలువురు రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలు చెల్లించాలని నోటీసులు జారీ చేయడం దారుణమని బాధిత రైతు మండవ చంద్రయ్య అన్నారు. మంగళవారం ఆయన కలకోవలో మాట్లాడుతూ.. ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభంలో ఉన్నందున రైతులంతా పెట్టుబడులు పెట్టి ఉన్నామని, గ్రామాల్లో విషజ్వరాల బారిన పడి అప్పులపాలైన ప్రస్తుత తరుణంలో రుణాలు చెల్లించాలని సొసైటీ సిబ్బంది నోటీసులు జారీ చేయడం సమంజసం కాదన్నారు. ఈ విషయమై తాను రాష్ట్ర అధికారులకు, మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చంద్రయ్య తెలిపారు.

సీపీఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : చండీగఢ్ రాష్ట్రంలో ఈనెల 21న నిర్వహించబోయే సీపీఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా కొరత నివారించాలని, రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందజేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, నాయకులు గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమణ పాల్గొన్నారు.

సమస్యలపై సీపీఎం సర్వే

మునగాల : మండంలంలోని కొక్కిరేణిలో నెలకొన్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి సర్వే చేపట్టారు. తాము గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు తెలిపారు. పార్టీ మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, నాయకులు రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, నిడిగొండ శంభయ్య, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు వట్టెపు చినసైదులు, ములకలపల్లి సైదులు, లింగయ్య, లచ్చయ్య, ఉమ, ఈదమ్మ పాల్గొన్నారు.

జగన్నాథపురంలో..

మండలంలోని జగన్నాథపురంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్రి రాములు, జిల్లా కమిటీ సభ్యుడు షేక్ సైదా ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని, ప్రజలు విషజ్వరాల బారిన పడే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న, వెంపటి బ్రహ్మం, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ, భూతం వెంకన్న, దైదా సైదులు, దాసరి గుర్వయ్య, స్టాలిన్, పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : కలెక్టర్


క్రీడాపోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

కోదాడ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తూ వాటిల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ కోరారు. కోదాడ బాలుర పాఠశాల ఆవరణలో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో సాయంత్రం క్రీడలు తప్పనిసరిగా ఆడించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంఈఓ సలీంషరీఫ్, కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వాజిద్‌అలీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యశాల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

కోదాడలో నిర్మాణంలో ఉన్న 100 పడకల వైద్యశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మంగళవారం ఆయన ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేశారు. వైద్యశాలకు అవసరమైన పూర్తిస్థాయి వైద్యులను త్వరలో నియమిస్తామని ఆయన తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకుల రాస్తారోకో


రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నడిగూడెం : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ మంగళవారం నడిగూడెం బస్టాండ్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని, కక్ష సాధింపు చర్యగా వ్యవహరిస్తుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కె.చంద్రశేఖర్‌రావుపై అబండాలు వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల సమన్వయ కమిటీ నాయకులు అనంతుల ఆంజనేయులు, నాయకులు గార్లపాటి శ్రీనివాసరెడ్డి, మారుతి ఉపేందర్, బోనగిరి ఉపేందర్, నాగేశ్వరరావు, గంగరాజు, దాసరి శ్రీను, దున్న రవి, వెంకటేశ్వర్లు, మౌలానా, దున్న ప్రవీణ్, మేకల వీరబాబు, షేక్ గోస్మియా, సీతరాములు, వెంకటేష్, నరేష్, మహేష్, చందు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


హుజూర్‌నగర్ : బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్

హుజూర్‌నగర్ : గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వేపలసింగారంలో కందిబండ వరకు రూ.2.31 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ నర్సింహ, పార్టీ మండల అధ్యక్షుడు చెక్కర వీరారెడ్డి, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, నాయకులు సింగారపు సైదులు, రిక్కల ఆదినారాయణరెడ్డి, ముడెం గోపిరెడ్డి, జయరాజ్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు వాయిదా

హుజూర్‌నగర్, లక్కవరంలలో రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేయాల్సి శంకుస్థాపనలు మంగళవారం వాయిదా పడ్డాయి. మంత్రి షెడ్యూల్ ప్రకారం హుజూర్‌నగర్, లక్కవరంలలో రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేయాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్‌కు అత్యవసరంగా మీటింగ్ ఉండటంతో మిగిలిన కార్యక్రమాలను తర్వాత చేసుకుందామని వాయిదా వేసి మంత్రి హైదరాబాద్ వెళ్లిపోయారు. దీంతో నాయకులు, కార్యకర్తలు కొంత నిరాశతో వెనుదిరిగారు.

విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి


మేళ్లచెరువు : కస్తూరిబా విద్యాలయంలో భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్

మేళ్లచెరువు : నియోజకవర్గంలో విద్యా ప్రమాణాల మెరుగుకు కృషిచేస్తునట్లు స్థానిక ఎమ్మెల్యే, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని కేజీబీవీలో రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుజూర్‌నగర్, కోదాడలో ఐటీఐ కళాశాలలు, హుజూర్‌నగర్‌లో జూనియర్ కళాశాలలో రూ.7.5 కోట్లతో నూతన భవనాలు, హుజూర్‌నగర్‌లోని డిగ్రీ కాలేజీలో నూతన భవన నిర్మాణానికి రూ.4.5 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. గడ్డిపల్లిలో రూ.250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ విద్యాలయం ఏర్పాటుకు కూడా భూసేకర చేస్తున్నట్లు పేర్కొన్నారు.. కోదాడలో రూ.50 కోట్లతో జవహర్ నవోదయ పాఠశాలను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఆర్డీఓ శ్రీనివాసులు, డీఈఓ అశోక్, ఎంఈఓ శ్రీనివాస్, పాఠశాల ఎస్ఓ ప్రసన్న, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ ప్రతాప్‌లింగం, ఎస్ఐలు సందీప్‌రెడ్డి, పరమేష్, నాయకులు కొండారెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి, సైదేశ్వరరావు, ఇంద్రారెడ్డి, సృజన, నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● వినాయక చవితి వేడుకలు


మునగాలలో భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య, వాసవీక్లబ్ సభ్యులు


కోదాడ : వినాయక మండపం వద్ద కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు